మల్లన్న జాతర కరపత్రం ఆవిష్కరణ

రామాయంపేట, ఫిబ్రవరి 4 : పట్టణంలోని మల్లికార్జునస్వామి జాతర కరపత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జాతర జరుగుతుందని తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ ఉత్సవాలు

చేగుంట, ఫిబ్రవరి 4 : గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ అని నార్సింగి జడ్పీటీసీ కృష్ణారెడ్డి అన్నారు. నార్సింగి మండలం పెద్దతండాలో ఆదివారం సేవాలాల్ ఉత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ చత్రీయ ఆధ్వర్యంలో సేవాలాల్ ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు, హోమం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు మల్లేశం, భూపతి ఉన్నారు.

విద్యుత్ మీటర్‌కు సెల్‌ఫోన్ నెంబర్ లింకు

రామాయంపేట, ఫిబ్రవరి 4 : ఇంటికి సంబంధించిన విద్యుత్ మీటర్లకు వినియోగదారులు తమ సెల్‌ఫోన్ నెంబర్‌ను లింకు చేసుకోవాలని ఏఈ పెంట్యానాయక్, లైన్‌మెన్ శ్రీనివాస్ సూచించారు. ఆదివారం రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో విద్యుత్ మీటర్లు ఉన్న ఇండ్లను పరిశీలించారు. వినియోగదారులు తమ విద్యుత్ మీటర్‌కు సెల్‌ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని, లేదా విద్యుత్ మీటర్ బోర్డు వద్ద సెల్‌ఫోన్ నెంబర్ రాయాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

24 ఏండ్లకే.. జిల్లాస్థాయి ఉద్యోగం

స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

రామాయంపేట, ఫిబ్రవరి 4 : రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన అలేఖ్య జిల్లాస్థాయి ఉద్యోగం సాధించింది. మహిళాశిశు సంక్షేమశాఖలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారిగా నియామకపత్రం అందుకున్నారు. 24 ఏండ్లలోనే జిల్లా అధికారిగా అలేఖ్య ఎంపిక కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలేఖ్య తల్లిదండ్రులు మసాయిపేట మల్లేశం, ఏసుమణి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు.

బిడ్డకు జన్మనించి.. తల్లి మృతి

కావేటి లత (ఫైల్)

చేగుంట, ఫిబ్రవరి 4 : బిడ్డకు జన్మనించి తల్లి మృతి చెందిన ఘటన చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో జరిగింది. మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి ఎల్లారెడ్డి తెలిపిన వివరాలు.. గొల్లపల్లికి చెందిన కావేటి లత(25)కు శనివారం సాయంత్రం పురిటి నొప్పులు రావడంతో తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బిడ్డకు జన్మనిచ్చిన లతకు తీవ్ర రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందిందన్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు, భర్త ఉన్నారు. కాన్పు కోసం వెళ్లి బిడ్డకు జన్మనించి తల్లి మృతి చెందడంతో గొల్లపల్లి గ్రామంలో విషాదం అలుముకున్నది.

విజేతలకు కరాటే బెల్టుల అందజేత

బెల్టులు ప్రదానం చేస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4 : ఎవరెస్ట్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వెస్లీ పాఠశాల మైదానంలో ఆదివారం కరాటే పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన 25 మందికి ఎల్లో, ఆరెంజ్, గ్రీన్ బెల్టులతోపాటు ప్రశంసాపత్రాలను కరాటే మాస్టర్లు మహేశ్‌కుమార్, స్వప్నతోపాటు నిర్వాహకుడు భువన్‌కుమార్ అందజేశారు.

అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామచంద్రం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 4: అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామానికి చెందిన ముత్తిగల రామచంద్రం ఎన్నికయ్యారు. ఆదివారం మెదక్‌లో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఖాజాపూర్‌కు చెందిన మన్నె బాలస్వామిని ఎన్నుకున్నారు.

ఉద్యమకారుడికి దక్కిన గుర్తింపు

నర్సాపూర్, ఫిబ్రవరి 4 : నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన అశోక్‌గౌడ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ఆదివారం మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైనందున అశోక్‌గౌడ్‌ను మాజీ మంత్రి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నాయకుడికి మున్సిపల్ చైర్మన్ పదవి వరించడం ఆనందంగా ఉందన్నారు. కౌన్సిలర్లు కలిసికట్టుగా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. హరీశ్‌రావును కలిసినవారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, కౌన్సిలర్ రాంచందర్, బీఆర్ఎస్ నాయకులు గోపి, భిక్షపతి, నగేశ్, బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, దావూద్, జ్ఞానేశ్వర్, సాగర్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్ ఉన్నారు.



నర్సాపూర్: మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి: బాధితురాలి కుటుంబసభ్యులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సేవాలాల్, జగదాంబ మాత విగ్రహాల ప్రతిష్ఠకు ఆహ్వానం

మున్సిపల్ చైర్మన్‌కు మాజీ మంత్రి శుభాకాంక్షలు

మామిడ్యాల శివారులో రోడ్డు ప్రమాదం

మాసాయిపేట, ఫిబ్రవరి 4 : మాసాయిపేట మండలంలోని రామంతాపూర్‌తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సంత్ సేవాలాల్, జగదాంబమాత విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. ఈ నెల 15 నుంచి నిర్వహిస్తున్న విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలకు హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి రామంతాపూర్‌తండా గ్రామస్తులు ఆహ్వాన పత్రికను అందజేసి, ఉత్సవాలకు రావాలని కోరారు. హరీశ్‌రావును కలిసినవారిలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితోపాటు రామంతాపూర్‌తండా వాసులు ఉన్నారు.

ఎల్వోసీని అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

వెల్దుర్తి, ఫిబ్రవరి 4 : వెల్దుర్తి మండలంలోని శెట్‌పల్లికలాన్ గ్రామానికి చెందిన కీర్తన తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. కీర్తన వైద్యచికిత్సకు సాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించిన రూ. 1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాన్ని కీర్తన కుటుంబసభ్యులకు ఆదివారం తన నివాసంలో అందజేశారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ రంగ కృష్ణ

నర్సాపూర్‌లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న సీఐ రంగ కృష్ణ

నర్సాపూర్, ఫిబ్రవరి 4 : ప్రజలు మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సీఐ రంగ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాలు నిర్వహించారు. 2023లో భాగంగా జిల్లాస్థాయి చెకుముఖి సైన్స్ ప్రతిభా పరీక్షను నర్సాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాస్థాయి పోటీ పరీక్షకు మండల స్థాయి విజేతలు సుమారు 20 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీ పరీక్ష ప్రారంభానికి ముఖ్య అతిథులుగా సీఐ కృష్ణ, ప్రముఖ వైద్యుడు నరసింహారెడ్డి, ఎంఈవో బుచ్చానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థిగా సాధించిన జ్ఞానాన్ని తోటివారికి తెలియజేయాలన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముఖి ప్రతిభా పరీక్ష విద్యార్థులకు ఎంతో జ్ఞానాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం షఫీయొద్దీన్, జన విజ్ఞాన వేదిక మెదక్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి దేవులా, కోశాధికారి పండరి, బాధ్యులు రమేశ్‌రాజు, చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, నాగరాజు, శంకరాచారి ఇదితరులు పాల్గొన్నారు.

‘ఓపెన్’ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4 : 2023-24 విద్యాసంవత్సరానికి ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు హవేళీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ప్రతి ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు మధుమోహన్ తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. కూచన్‌పల్లి అధ్యయన కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాయన కేంద్రం అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కేశవ్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూచన్‌పల్లి కేంద్రంలో పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కూచారంలో స్వచ్ఛభారత్ వేడుకలు

300వ వారం స్వచ్ఛ భారత్ వేడుకలు జరుపుకొంటున్న కూచారం యువత

మనోహరాబాద్, ఫిబ్రవరి 4: మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో 300 ఆదివారం స్వచ్ఛభారత్ వేడుకలను 'నేచర్ ఐకాన్ యూత్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. గ్రామానికి చెందిన యువకులు ఉమ్మడి తూప్రాన్ మండల ఎంపీడీవో, ప్రస్తుత సంగారెడ్డి డీఆర్డీవో శ్రీనివాసరావు ప్రోత్సాహంతో గ్రామసేవ కొరకు ముందుకు వచ్చారు. 'నేచర్ ఐకాన్ యూత్' పేరిట గ్రామంలో నిరంతరాయంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అనతికాలంలోనే కూచారం స్వచ్ఛ గ్రామంగా రూపుదిద్దుకుంది. ఇప్పటివరకు 300 ఆదివారాలు క్రమం తప్పకుండా గ్రామస్తులు గ్రామంలో స్వచ్ఛత పనులు చేపట్టారు. కాగా, తమకు అండగా నిలిచిన గ్రామస్తులు, దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులను నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. కూచారం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని జీడిపల్లి గ్రామస్తులు స్వచ్ఛభారత్ పనులు చేస్తున్నారు.

ప్యాకింగ్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వెల్దుర్తి, ఫిబ్రవరి 4 : మండలకేంద్రం మాసాయిపేట శివారులో మాసాయిపేట – ధరిపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీలక్ష్మీగణపతి ప్యాకింగ్ ప్రోడక్ట్ ట్రే పరిశ్రమలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో కూలీలు వెంటనే పరిశ్రమ యజమానితోపాటు ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. కోడిగ్రుడ్ల ట్రే తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు భారీగా ఉండడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

రెడ్‌క్రాస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు

హైదరాబాద్‌లో అవార్డు అందుకుంటున్న ఏలేటి రాజశేఖర్‌రెడ్డి

రామాయంపేట, ఫిబ్రవరి 4: రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణలో రక్తదాన, అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ మెదక్ జిల్లా వైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డికి లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ పట్టిహిల్ అవార్డు అందజేశారు. లయన్స్ క్లబ్ సేవలను గ్రామాలకు విస్తరించాలని రాజశేఖర్‌రెడ్డికి సూచించారు.

బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

మనోహరాబాద్, ఫిబ్రవరి 4 : మెదక్ పార్లమెంట్ బీజేపీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం మనోహరాబాద్ మండలకేంద్రంలోని శుభం గార్డెన్స్‌లో నిర్వహించారు. సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చూగ్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి పాల్వాయి హరీశ్‌బాబు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు హాజరయ్యారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. సాయంత్రం 4 గంటలకు జరిగిన సమావేశానికి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీజేపీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

కొయ్యగుట్ట మల్లన్నకు పట్నం పూజలు

బోనాలు ఉరేగిస్తున్న భక్తులు

మెదక్ రూరల్, ఫిబ్రవరి 4 : మెదక్ మండలంలోని మంబోజిపల్లి లోని కొయ్యగుట్ట మల్లన్న అలయంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం పూజారి మల్లన్న ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగరేగు చెట్టు వద్ద పట్నం పూజలు చేశారు. మహిళలు బోనాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మంచు కురిసే వేళలో...

నిజాంపేటలో పంట పొలాలపై కురుస్తున్న పొగమంచు

నిజాంపేట, ఫిబ్రవరి 4 : నిజాంపేట మండల వ్యాప్తంగా ఆదివారం పొగమంచు విపరీతంగా కురిసింది. రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులు హెడ్ లైట్లు వేసుకొని వాహనాలను నడిపారు. పొగమంచుతో రైతులు వ్యవసాయ పనులను ఉదయం పది గంటల వరకు సూర్యోదయం అయ్యేవరకు వాయిదా వేసుకున్నారు.

విద్యార్థికి ప్రజాప్రతినిధుల అభినందనలు

సాయిచరణ్

నిజాంపేట, ఫిబ్రవరి 4 : ఇటీవల తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం అధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలో నిజాంపేట మండలం బచ్చురాజ్‌పల్లి తండాకు చెందిన రమావత్ సాయిచరణ్ ప్రథమ బహుమతి పొందాడు. సాయిచరణ్ ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ పరీక్షలో పాల్గొంటారు. సాయిచరణ్‌ను ఆదివారం ఎంపీపీ సిద్ధిరాములు,వైస్ ఎంపీపీ ఇందిరాకొండల్‌రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం బృందం

షీటీంతో 'ఆమె'కు భరోసా

- మహిళల రక్షణలో కీలకం
- ఫోన్ చేస్తే చాలు.. తక్షణ రక్షణ
- వేధింపుల నుంచి విముక్తి
- మెదక్ జిల్లా షీ టీమ్ ఫోన్ నంబర్ 8712657963
- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు
- ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 4: మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నది. ఇందులో భాగంగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం పోలీస్ శాఖలో అనేక నూతన సంస్కరణలు తీసుకొచ్చింది. ప్రధానంగా మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2014 అక్టోబర్ 24 షీ టీమ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లాలో రెండు సబ్ డివిజన్లలో ఒక్కో షీ టీమ్‌ను ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పిస్తున్నారు.

భరోసానిస్తున్న షీ టీమ్స్..

మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్లలో షీ టీములను ఏర్పాటు చేసి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. జనవరిలో 29 కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యపర్చారు. దీంతోపాటు బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, సినిమా హాళ్ల వద్ద క్యూఆర్‌కోడ్‌తో కూడిన షీ టీమ్ పోస్టర్లను అతికించారు. మహిళలకు సమస్యలు ఎదురైతే వెంటనే క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

పెరుగుతున్న సైబర్ మోసాలు..

ఆకతాయిల వేధింపులతోపాటు ఉద్యోగం చేసే మహిళలను ఉన్నత స్థాయి అధికారులు ఇబ్బంది పెట్టడం, విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం వంటి వాటిపై షీ టీమ్‌లు కఠినంగా వ్యవహరిస్తున్నది. ఫిర్యాదులు అందిన వెంటనే బాలికలు, యువతులు, మహిళలకు ఇబ్బంది పెట్టే ఆకతాయిలను అరెస్ట్ చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిందితులకు శిక్షపడేలా చూస్తున్నారు. ఇంటర్‌నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు సైతం గణనీయంగా పెరిగాయి. సోషల్ మీడియా ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ఫేక్ ఐడీలను క్రియేట్ చేసి మైనర్ బాలికలను టార్గెట్ చేస్తున్నారు. స్నేహం పేరిట పోస్టులు పెట్టి దగ్గరవుతున్నారు. అనంతరం వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి కేసుల్లోనూ షీ టీమ్ పోలీసులు ఆకతాయిల ఆటలు కట్టిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలతోపాటు ఇతర వ్యక్తిగత భద్రతకు సంబంధించిన సమాచారాన్ని పోస్టు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఐదుగురికి కౌన్సెలింగ్

తరచూ నేరాలు జరిగే ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా షీ టీమ్ పోలీసులు ఆగస్టు నుంచి ఇప్పటి వరకు 116 సార్లు హాట్‌స్పాట్లను సందర్శించారు. 48 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మెదక్ డివిజన్ పరిధిలో 1 ఆకతాయిలను రెడ్‌హ్యాండ్‌గా పట్టుకొని కౌన్సెంగ్ ఇచ్చారు. మార్పు కనిపించకపోతే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు.

100 డయల్..

మహిళలను వేధిస్తే ఆత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇచ్చి, పోలీసుల సాయం పోందాలి. లేదా జిల్లా షీ టీమ్ వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందించవచ్చు. జిల్లాలో 18 ఏండ్లు నిండకుండా వివాహం చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు.

వేధిస్తే కఠిన చర్యలు

మహిళలను వేధి స్తే కఠినచర్యలు తప్పవు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే వెంటనే షీటీం నంబర్‌కు 8712657963కు కాల్ చేయాలి. క్యూఆర్‌కోడ్ చేసి ఎక్కడి నుం చైనా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఎలాంటి ఆపద వచ్చినా డయల్ 100 స మాచారం ఇస్తే పోలీసులు వచ్చి అదుకుంటారు. గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి. సెల్ నంబర్లు, వ్యక్తిగత సమాచారం ఇతరులతో పంచుకోకూడదు. - ఎస్పీ బాలస్వామి

మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

దైవ సందేశం వినిపిస్తున్న ప్రెసిబేటరి ఇన్‌చార్జి శాంతయ్య, పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4 : మెదక్ మహాదేవాలయం (చర్చి) ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వందలాది మంది పాల్గొన్నారు. మొదటిసారిగా హాస్టల్ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ చర్చి పరిధిలోని సుమారు 600 మంది సీఎస్ఐ వసతి గృహాల విద్యార్థులు ప్రార్థనల్లో పాల్గొని, భక్తి గీతాలను ఆలపించారు. చర్చి ప్రెసిబేటరి ఇన్‌చార్జి శాంతయ్య దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల్లో పాస్టర్లు డేవిడ్, జైపాల్, సువర్ణ, సీఎస్ఐ కమిటీ సభ్యులు సంపత్, డగ్లస్, నోబుల్‌సన్, జాన్సన్ పాల్గొన్నారు.

గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇంటర్ బోర్డు జిల్లా అధికారి సత్యనారాయణ

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4: తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా క్యాలెండర్‌ను ఆదివారం కలెక్టరేట్‌లో ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈసీ ప్రిన్సిపాల్ శశిధర్, అధ్యాపకులు నరేందర్, జీజేఎల్ఏ ప్రెసిడెంట్ అశోక్, నాయకులు పవన్, గిరిధర్, జబీన్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, వెంకటయ్య, జ్యోతి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

రేణుకాఎల్లమ్మ దేవాలయం

రామాయంపేట, ఫిబ్రవరి 4 : పట్టణంలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 6 నుంచి 14 వరకు వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న చండీ హోమం, 9న కుంకుమార్చన కార్యక్రమం, 10న కాటమరాజు ఎదుర్కోళ్లు, గంగబోనం, 11న గ్రామ దేవతలకు బోనాల సమర్పణ, 12న పుట్ట బంగారం, ఎదుర్కోళ్లు, 13న రేణుకాఎల్లమ్మ జమదగ్ని కల్యాణం, బోనాల సమర్పణ, తీగల రాజేశంగౌడ్ బృందం ఒగ్గు కథ, 14న అంబేద్కర్ విగ్రహం వద్ద ఒగ్గుకథ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు ప్రజలందరూ తరలిరావాలని కోరారు.